# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 2 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 2, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16




నాగారం మున్సిపాలిటీ రాంపల్లి నాలుగో వార్డులో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేస్తున్న దృశ్యం

## మా మద్దతు మీకే..

- గులాబీ దళానికి జననీరాజనం
- బీఆర్ఎస్ అభ్యర్థులకు అడుగడుగునా బ్రహ్మరథం
- ఎక్కడ పర్యటించినా.. స్వచ్ఛందంగా మద్దతు
- భారీ మెజార్టీతో గెలిపించుకుంటామంటూ.. ఏకగ్రీవ తీర్మానాలు

10

### ఎవరెవరూ ఎక్కడ

| నియోజకవర్గం/ ప్రాంతం | లబ్ధిదారులు | ఇండ్లు పంపిణీ చేసే ప్రజాప్రతినిధి |
|---|---|---|
| పటాన్‌చెరు/ కొల్లూరు-2 | 6067 | మంత్రి హరీశ్‌రావు |
| మేడ్చల్/రాంపల్లి | 3214 | మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ |
| కుత్బుల్లాపూర్/దుండిగల్ | 3142 | మంత్రి మహమూద్ అలీ |
| చేవెళ్ల / శంకర్‌పల్లి | 1361 | మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి |
| మహేశ్వరం/మన్‌సాన్‌పల్లి | 2099 | మంత్రి సబితాఇంద్రారెడ్డి |
| ఇబ్రహీంపట్నం / అబ్దుల్లాపూర్‌మెట్ | 472 | మంత్రి సబితాఇంద్రారెడ్డి |
| మేడ్చల్/అహ్మద్‌గూడ | 1965 | మంత్రి చామకూర మల్లారెడ్డి |
| శేరిలింగంపల్లి/నలగండ్ల | 344 | డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ |
| రాజేంద్రనగర్/నార్సింగి | 356 | మేయర్ గద్వాల్ విజయలక్ష్మి |

# మూడో విడుత

# 36,884 మందికి..

## నేడు 19, 020 మందికి

- డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ
- లబ్ధిదారులకు గృహాలను అందజేయనున్న ప్రజాప్రతినిధులు
- 5న మిగిలిన 17,864 మందికి అందజేత

సిటీబ్యూరో, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ ): పేదింటి ఆత్మగౌరవాన్ని పెంచేలా.. 'ఇది నా ఇల్లు' అని తలెత్తుకొని తిరిగేలా.. సకల సౌకర్యాలతో చక్కటి సౌధాలను నిర్మించి.. రూపాయి కూడా చెల్లించే అవసరం లేకుండా అద్భుతమైన డబుల్‌బెడ్రూం ఇండ్లను నిర్మించి.. పేదలకు దశలవారీగా పూర్తి ఉచితంగా పంపిణీ చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం. రూ. 9,600 కోట్ల రూపాయల వ్యయంతో జీహెచ్ఎంసీ పరిధిలో ఎంతో విలువైన స్థలాల్లో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టింది. నిర్మించిన గృహాలను ఎంతో పారదర్శకంగా, రాజకీయ ప్రమేయం లేకుండా, పార్టీలకు అతీతంగా ర్యాండమైజేషన్ విధానంలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించి.. లబ్ధిదారులను ఎంపిక చేసి.. అందజేస్తున్నది. మొదటి విడుతలో 11,700 మందికి, రెండో విడుతలో 13,200 మందికి ఇండ్లను మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందించినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ తెలిపారు. మూడో విడుతలో 36,884 మందిని ఎంపిక చేశామని, సోమవారం 19,020 మందికి, 5న మిగిలిన వారికి గృహాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.





'పేదింటి ఆత్మగౌరవాన్ని పెంచేలా.. ఇది నా ఇల్లు అని తలెత్తుకొని తిరిగేలా..'



### దేశంలో మొదటిది.. ప్రపంచంలో రెండోది

- ఔటర్‌లో సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్
- ప్రారంభించిన మంత్రి కేటీఆర్

10

## దళిత సాధికారతలో జలమండలి ముందంజ

12

- సీవర్ జెట్టింగ్ యంత్రాలతో ఇప్పటికే యజమానులైన కార్మికులు
- తాజాగా మరో 162 మందికి
- మురుగు వ్యర్థాల రవాణా వాహనాలు
- నేడు లబ్ధిదారులకు అందజేయనున్న మంత్రి కేటీఆర్
- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం

## బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్

ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్‌నెస్ మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. పెయింట్ ద సిటీ పింక్ క్యాంపెయిన్ నిర్వహణలో భాగంగా టీహబ్‌ను ఇలా గులాబీ లైట్లతో అలంకరించారు.

